RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 06 మంగళవారం సంపుటి : 29 సంచిక : 104



2లో

## పల్లె పల్లెకు బిజెపి.. శరవేగంగా గ్రామ కమిటీలు

## పిడుగులు పడే అవకాశం జాగ్రత్త వహించాలి


– కలెక్టర్ తమీమ్ అన్సారియ




అగ్ని న్యూస్,మార్కాపురం (మే 5): జిల్లా లోని పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు.త్రిపురాంతకం, పెద్దారవీడు,గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దొనకొండ, పుల్లలచెరువు, కురిచేడు , మార్కాపురం, పొదిలి, దర్శి,కొనకన మిట్ల మండలాల్లోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, సాధ్యమైనంతవరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలిపారు. స్థానిక ప్రభుత్వ అధికారులకు సహకరించాలని, ప్రాణ నష్టం జరగకుండా అధికార యంత్రాంగం చర్యలపై దృష్టి పెట్టినట్లు సమాచారం.

## సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే కందుల



అగ్నిన్యూస్,మార్కాపురం(మే5):సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 32వ వార్డులోని చర్చి వద్ద డీప్ బోర్ కు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఈ ప్రాంత ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి డీప్ బోరు కు సోమవారం శంకుస్థాపన చేశారు. అదే విధంగా వార్డ్ లోని మహిళలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా 2లో

## ఖగోళ యొక్క అద్భుతం నీడ మాయం



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 5): ఖగోళ అద్భుతం వల్ల సోమవారం నుండి ఈ నెల 14 వరకు మిట్ట మధ్యాహ్నం మనిషి లేదా వస్తువు యొక్క నీడ దాదాపు రెండు నిముషాల పాటు మాయమవుతుందని 2లో

## వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే5):రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయమని,తొలకరి చినుకులు పడగానే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం 2లో

## పల్లె పల్లెకు బిజెపి.. శరవేగంగా గ్రామ కమిటీలు

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (మే 5): బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పివి కృష్ణారావు పల్లె పల్లెకు బిజెపి అనే నినాదంతోప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు నియమిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. నేడు పలు గ్రామాలలో నూతన కమిటీలను నియమించి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల మండలంలో జరిగిన సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీకమిటీలను నియమిస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ బలాన్ని నిరూపించేందుకు కమిటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె శ్రీనివాస్ చౌదరి, వెంకటేశ్వరరావు, రంగస్వామి నాయుడు, రాజస్థాన్ సింగ్ దూదేకుల కాసు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి ...

అప్పటికప్పుడు స్పందించి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కమిషనర్ నారాయణ రావు, ఏఎంసిచైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి , టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, కౌన్సిలర్ చిన్న షేక్షావలి, 33 వ వార్డు కౌన్సిలర్  నాలి కొండయ్య యాదవ్,తెలుగుదేశం నాయకులు, వార్డ్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఖగోళ యొక్క అద్భుతం నీడ మాయం

మొదటి పేజి తరువాయి ...

ఇంటర్నేషనల్ ఆస్ట్రాయిడ్ సెర్చ్ క్యాంపెయిన్ వారు తెలిపిన విషయాన్నీ స్థానిక కమలా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఓబీనబోయిన రామాంజ నేయులు, కూనపులి లక్ష్మీ కీర్తి లు ప్రయోగ పూర్వకముగా పరిశీలించారు. అందుకు గల కారణాలను తెలుపుతూ భూమి యొక్క అక్షం 23.5 డీగ్రీ లు వంపు గా ఉన్నందున సూర్యుని చుట్టూ భ్రమణం చేసే సమయం లో సూర్యుని స్థానం ఉత్తర -దక్షిణ దిశల్లో మారుతూ ఉంటుంది. మన తెలుగు రాష్టల్లో యేటా రెండు సందర్భాల్లో కర్కాటక మకర రేఖల మధ్య ప్రదేశాల్లో సూర్యుని కిరణాలు నిట్ట నిలువు లంభంగా ప్రసారించటం వల్ల ఇలా జరుగుతుంది అని, నీడ మాయమవుతుందని రామాంజనేయులు వివరించారు. విద్యార్థులు వేసవి లో సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి కలిగి తద్వారా మంచి మెలుకువలు పెంపోందించుకోవాలని ఆకాంక్షించారు.

## వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మొదటి పేజి తరువాయి ...

మధ్యాహ్నం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి  పాల్గొని రైతులకు తీపి కబురు చెప్పారు. పెట్టుబడి సహాయం కింద తొలకరి చినుకులు పడగానే రూ.7 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తర్వాత రెండు విడతల్లో 7వేలు,6 వేలు రైతులకు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పంట నష్టం కూడా అందించిన దాఖలు లేవని అన్నారు 96 రకాల వ్యవసాయ పనిముట్లను గిద్దలూరు నియోజకవర్గంలో రైతులకు సబ్సిడీ పై అందించడం జరిగిందన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన సీఐ సురేష్

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే5): పట్టణంలోని వైఎస్ఆర్ సెంటర్ లో గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి సరైన పత్రాలు ఉన్నాయ లేదా అని చెక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరమని, దీంతోపాటు ప్రమాదాలు జరిగితే తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు మద్యం సేవించిన సమయంలో వాహనాలు నడపకుండా ఉండాలని,వాహనదారులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని ఆయన తెలియజేశారు .

## లేబర్ కోడ్ల రద్దు కోరుతూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



### కనీస వేతనం 26వేలు చేయాలి సిఐటియు, ఏఐటియూసి డిమాండ్

అగ్నిన్యూస్,మార్కాపురం(మే5): మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను  జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం సోమవారం మార్కాపురం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, టౌన్ కార్యదర్శి పి రూబెన్, ఏఐటీయుసీ  జిల్లా నాయకులు అందే నాసరయ్య, టౌన్ కార్యదర్శి ఎస్.కె కాసిం లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చలేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వతేదిన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పని చేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు   కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరుగుతున్నాయని, ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత  కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ అండ్ ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని అని అన్నారు. చట్టాన్నిఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాల కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై,కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తంలేకుండా భారీగా పాల్గొనడం ద్వారా కార్మిక వ్యతిరేక కోడ్లను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని,   సమ్మె జయప్రదం కోసం అన్ని మండలాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఈ సందర్భంగా సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ అధ్యక్షుడు కే సుబ్బరాయుడు, మండల నాయకులు జే. నాగరాజు,ఏఐటీయూసీ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## 8 నుండి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

అగ్నిన్యూస్,మార్కాపురం(మే5): కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఉత్సవాలు కళ్యాణం మే 8 గురువారం నుండి 13 వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్నారు. మే 8 గురువారం సాయంత్రం 9 గంటలకు కళ్యాణం, అనంతరం అల్పాహారం కలదు.9 వ తేదీ శుక్రవారం హనుమంత వాహనం,10 వ తేదీ శనివారం గరుడ వాహనం,11 వ తేదీ ఆదివారం గజవాహనం, 12 వ తేదీ సోమవారం రథోత్సవం, 13 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం అన్నప్రసాదం జరుగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.భక్తులు స్వామి దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రేషన్ బియ్యం మాఫియా లో అంతర్యుద్ధం




(అగ్ని ప్రతినిధి,పల్నాడు జిల్లా)

కారంపూడి మండలంలో రేషన్ బియ్యం సేకరిస్తున్న అధికార పార్టీలో విభేదాలు బయటపడ్డాయి.కారంపూడి మండలంలోని పలు గ్రామాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని ఒక వర్గం లారీలో తరలిస్తుండగా, అర్ధరాత్రి పేటసన్నిగండ్ల వద్ద కాపు కాచి అధికార పార్టీలోని ప్రత్యర్థి వర్గం దాడి చేసింది. లారీ అద్దాలు పగలగొట్టి, రేషన్ బియ్యం పై పెట్రోల్ పోసి దుండగులు నిప్పు పెట్టారు. రేషన్ మాఫియా దాడుల తోనడిరోడ్డుపై రేషన్ బియ్యం గోతాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రభుత్వ గోతాల్లోనే యథేచ్ఛగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముఠా గుట్టురట్టు అయింది.నెలలో మూడవ తారీఖు నే రేషన్ బియ్యం తరలించుకు పోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ఘటనపై ఇప్పటివరకు పోలీసులకు పిర్యాదు అందలేదు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అగ్నిన్యూస్,తర్లుపాడు(మే5): తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 2004-2005 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు.పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు అనివిలాసిణి,అయ్యల్ నాగేశ్వరరావు, సుబ్బయ్య, పోలయ్య, ఒద్దుల రవిశేఖర్ రెడ్డి, కందుల రవితేజ, వెంకటేశ్వర రెడ్డి, సుక్కూర్, గోవిందయ్య, వినోద్, విజయసారధి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సుధాకర్, స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ క్రమం తప్పకుండా ప్రతి అయిదు సంవత్సరాలకి ఒకసారి పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. 2004 -2005 తమ పూర్వపు విద్యార్థులను కలుసుకునే విధంగా కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పదోతరగతి పాసైనతర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంతమంది ఉంటే మరి కొంతమంది విద్య, ఉపాధి, వివాహం, ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్ళి స్థిరపడటం జరిగింది. అయితే ఇన్నేళ్ళు అయినా ఇరవై సంవత్సరాల క్రితం.. ఈ పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలు, మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు..ఉపాధ్యాయుల వాత్సల్యం మరుపురానివి, అజ రామరణమైనవి.ఇరవై సంవత్సరాలు జీవన పోరాటంలో..విద్య.ఉద్యోగం..పెళ్లి.పిల్లలు..బాధ్యతల్లో మునిగి తేలిన మనం..మన ఉరుకుల పరుగుల జీవితాల్లో..ఒక రోజుని మరలా మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి..పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అపూర్వ అవకాశం..ఈ ఆత్మీయ కలయిక..కుటుంబాలతో సహా పాల్గొని..ఈ రోజుని మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకంగా మిగిలిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన ఎమ్మెల్యే

అగ్ని న్యూస్,ఒంగోలు ( మే 5): మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఒంగోలు బాలాజీ నగర్ మెయిన్ రోడ్ లో సోమవారం శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్గనైజర్ తోట నవీన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యూఎస్ సహకారంతో నిరుద్యోగ మహిళల కోసం ఈ ఉచిత కుట్టు మిషన్ శిబిరం ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు.18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించడం జరుగుతుందని చెప్పారు.శిక్షణ కాలం 90 రోజులపాటు ఉంటుందని,శిక్షణ అనంతరం కుట్టు మిషన్ తో పాటు సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు.మా శిక్షణశిబిరంలో ఉదయం 72 మంది, సాయంత్రం 72 మంది మొత్తం 144 మంది నిరుద్యోగ మహిళలకు రెండు బ్యాచ్ లుగా విడదీసి శిక్షణ ఇస్తున్నామని నవీన తేలిపారు.శిక్షణ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు తిరిగి సాయంత్రం రెండు గంటల నుండి 6 గంటల వరకు టైలరింగ్ లో పది సంవత్సరాలపాటు అనుభవం కలిగిన ట్రైనలతో శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు.ఒంగోలులో మొత్తం 6 బ్రాంచ్ లు ఉన్నాయని అన్నారు.ఉచిత కుట్టు మిషన్ శిక్షణలో చేరాలనుకునేవారు దగ్గర లోని "మీ సేవ" కార్యాలయాల్లో మీకు అందుబాటులో ఉన్న సెంటర్ లలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికెట్ లను పొందపరిచి మీ పేరును నమోదు చేసుకోవచ్చని నవీన అన్నారు.ఈ అవకాశాన్ని ఒంగోలులో ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజర్ నవీన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మంత్రి శ్రీను,బి.సీ కార్పొరేషన్ ఈ.డీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం, నగర అధ్యక్షుడు కొరారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి గా ధర్మా నాయక్



అగ్ని న్యూస్, మార్కాపురం (మే 5):వైఎస్ఆర్సిపి రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగానికి రాష్ట్ర కార్యదర్శి గా మార్కాపురం ఎస్వీకెపి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ధర్మా నాయక్ ను నియమించారు. ఈ సందర్భంగా ధర్మా నాయక్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి తో కలిసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ధర్మా నాయక్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే లు జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.








# ఇచ్చిన షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ

– ప్రజాదర్బార్లో నారా లోకేష్

(అగ్ని ప్రతినిధి,అమరావతి)

డీఎస్సీ ఖచ్చితంగా నిర్వహించి తీరుతామని ప్రజా దర్బార్ లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేయడం జరిగింది.డీఎస్సీ అభ్యర్థులు ప్రజా దర్బార్ లో నారా లోకేష్ ను కలిసి మరొకసారి టెట్ పరీక్ష నిర్వహించాలని డీఎస్సీ వాయిదా వేయాలని డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని కోరిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనిపై వివరణ ఇచ్చారు. ఏజ్ లిమిట్ ఇప్పటికే పెంచడం జరిగిందని ఇకపైన పెంచే ఆలోచన లేదని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే ఒకసారి టెట్ నిర్వహించారని మరోసారి టేట్ నిర్వహించే ఉద్దేశంతో ప్రభుత్వానికి లేదని తెలియజేశారు. డీఎస్సీ పరీక్షకు ప్రిపేర్ కావడానికి 90 రోజులు కనీసం కావాలని కాబట్టి డీఎస్సీ పరీక్షల వాయిదా వేయాలని అభ్యర్థులు కోరగా డీఎస్సీ పరీక్ష నిమిత్తం ప్రభుత్వం గత నవంబర్ లోనే సిలబస్ రిలీజ్ చేసిందని దాని ప్రకారం ప్రిపేర్ కావడానికి ఆరునెలలకు పైగా సమయం ఉందని, పాఠశాలల రీ ఆర్గనైజేషన్లో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్ల ఏర్పాటు జరుగుతుందని ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు లోపు భర్తీ చేయాల్సి ఉందని ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్ష ఇప్పటికే ప్రకటించిన తేదీల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని తెలియజేశారు

# ఏపీలో నేటి నుంచి ఆధార్ క్యాంపులు



(అగ్ని ప్రతినిధి,అమరావతి)

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి రెండు విడతల్లో ఆధార్ క్యాంపు లను నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 2025, మే 5 నుంచి 8 వ తేదీ వరకు ఒక విడత, 12 నుంచి 15 వ తేదీ వరకు మరో విడతలో ఈ క్యాంపు లను నిర్వహించనున్నట్లు తెలిపింది. 5 నుంచి 7, 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయసు గల వారు ఈ ప్రత్యేక క్యాంపుల్లోని సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)